ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152


Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 235
ఆదివారం 06 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

ఎస్సీ, ఎస్టీల రక్షణకు పటిష్ఠ వ్యవస్థ..

సీఎం చంద్రబాబు సమీక్ష

- ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- అట్రాసిటీ నిరోధక చట్టం అమలుపై నాలుగంచెల కార్యాచరణ ప్రణాళిక
- ఈ ఏడాది నమోదైన 810 కేసులన్నీ పరిష్కరించామని వెల్లడి
- 2023 నుంచి బాధితులకు రూ. 15.43 కోట్ల పరిహారం అందజేత
- రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో విజిలెన్స్ కమిటీల ఏర్పాటు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 05)

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) రక్షణ, సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలును పటిష్ఠంగా పర్యవేక్షించేందుకు రూపొందించిన నాలుగంచెల కార్యాచరణ ప్రణాళికపై అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ సమావేశం జరిగింది.ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యాచరణను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా 'ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీనితో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ ▶2లో

ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

పీఆర్సీకి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 05)

ఏపీలో ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఏర్పాటుతో పాటు మరికొన్ని సమస్యలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై సీఎం చర్చించారు. అక్టోబర్ 1 నుంచి రెండు డీఏలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. 2022 నాటి సరెండర్ లీవ్‌లు జనవరిలో ఇవ్వాలని నిర్ణయించింది. అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ వివరాలు వెల్లడించారు.

'సీఈవో సీఎం'గా కంటే నీటిని అందించిన నేతగా గుర్తుండాలనుకుంటున్నా: చంద్రబాబు సీఎం చంద్రబాబుతో ఉద్యోగ సంఘాల సమావేశం మంచి వాతావరణంలో జరిగిందని సూర్యనారాయణ తెలిపారు. పీఆర్సీతో పాటు రెండు డీఏలు, ఒక ఏడాది సరెండర్ లీవ్‌లు, రిటైరైనవారికి అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ రీస్టోరేషన్, ఈహెచ్ఎస్ బకాయిలు ప్రతి నెలా ఒకటో తేదీన ట్రస్ట్‌కి చెల్లింపు తదితర సమస్యల పరిష్కారానికి సీఎం హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉండాలని తాము కోరామని సూర్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఐఆర్ విషయంపై కొంత సమయం ఇవ్వాలని సీఎం చెప్పారన్నారు.

అనంతరం ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ సానుకూల వాతావరణంలో సీఎంతో చర్చలు జరిగాయన్నారు. పొరుగు సేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులుగా చేర్చాలని, గ్రామ సచివాలయ సిబ్బందికి నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరామన్నారు. సీఎం ప్రకటనపై ఉద్యోగ సంఘాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు.

4



కేరళంలోని అమృతపురి ఆశ్రమాన్ని సందర్శించిన నారా లోకేశ్

లోకేశ్‌ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటున్న మాతా అమృతానందమయి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 05)

కేరళంలోని కొల్లం జిల్లాలో ఉన్న ప్రసిద్ధ అమృతపురి ఆశ్రమాన్ని మంత్రి నారా లోకేశ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త

గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం: బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

మోదీ తెలివైన నాయకుడన్న బార్ట్ డె వెవర్

మోదీతో భేటీ కావడం తనకు లభించిన గౌరవమని వ్యాఖ్య

విశ్వవేదికపై భారత్ పాత్ర కీలకంగా మారిందన్న బెల్జియం ప్రధాని

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 01)

ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన...



4

మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం: గుడివాడ అమర్నాథ్

స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న గుడివాడ అమర్నాథ్

ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా

ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 05)

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక పోరును ఎదుర్కొనేందుకు తమ పార్టీ అన్ని విధాలా సమరసన్నాహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఒక్కటైనప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ

4

వెలిగొండకు వైకాపా ప్రభుత్వం వెచ్చించింది రూ.841 కోట్లే

చంద్రబాబు హయాంలోనే రూ.5,233 కోట్ల వ్యయం

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 05)

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం రూ.5,233 కోట్లు ఖర్చు చేస్తే.. మాజీ సీఎం జగన్ హయాంలో ఖర్చు చేసింది కేవలం రూ.841 కోట్లేనని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "2014-19 మధ్య రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం చంద్రబాబు ప్రభుత్వం రూ.12,484 కోట్లు ఖర్చు చేసింది. తర్వాత వచ్చిన జగన్



4

ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు

రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన

వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి

ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్న అయ్యన్న



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 05)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు.మరోవైపు, రేపు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. ▶2లో

మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీల రక్షణకు పటిష్ట వ్యవస్థ..

స్థాయిల్లో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసి, చట్టం అమలు తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద 810 కేసులు నమోదు కాగా, వాటన్నింటినీ పరిష్కరించినట్లు అధికారులు సమావేశంలో వెల్లడించారు. ఈ కేసుల విచారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రత్యేక సెషన్స్ కోర్టులు, ఒక ప్రత్యేక కోర్టు పనిచేస్తున్నాయని తెలిపారు. 2023 నుంచి 2026 ఆగస్టు వరకు 1,478 కేసుల్లో బాధితులకు రూ. 15.43 కోట్ల పరిహారాన్ని అందించినట్లు వివరించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు డీబీవీ స్వామి, వి. అనిత, జి. సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజీత్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యనార్, న్యాయశాఖ అధికారులు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడంపై కూడా సమావేశంలో చర్చించారు.

కేరళంలోని అమృతపురి ఆశ్రమాన్ని సందర్శించిన నారా లోకేశ్

మాతా అమృతానందమయితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలోని కాళీ ఆలయంతో పాటు అమృత విశ్వవిద్యాపీఠం క్యాంపస్, ఆయుర్వేద కళాశాలల్ని సందర్శించారు. మూడు గంటల పాటు ఆశ్రమంలో గడిపారు. అమృతపురి నిర్వాహకులు ఆశ్రమ విశేషాలను లోకేశ్‌కు వివరించారు.

గ్లోబల్ లీడర్లలో మోదీ అత్యంత స్ఫూర్తిదాయకం: బెల్జియం ప్రధాని ప్రశంసల వర్షం

మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని... కానీ ప్రధాని మోదీ మాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని... స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

వెలిగొండకు వైకాపా ప్రభుత్వం వెచ్చించింది రూ.841 కోట్లే

ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.రెండు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో పోలవరం కోసం రూ.19,500 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేశారు. వైఎస్సార్, జగన్ ఇద్దరి హయాంలో కలిపి కేవలం రూ.3,201 కోట్లు వెచ్చించారు" అని కాలవ శ్రీనివాసులు తెలిపారు.


ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం: గుడివాడ అమర్నాథ్

చేసేందుకు వణుకుతున్నాయని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి స్థానిక సమరాన్ని వాయిదా వేసేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు కూటమి నేతలు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని, ఈ స్థానిక ఎన్నికల ఫలితాలతో తమ అసలు రంగు బయటపడుతుందనే భయంతోనే కూటమి నాయకులు జంకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

గుండెపోటుతో రెవెన్యూ ఉద్యోగి మృతి సంతాపం వ్యక్తం చేసిన తహశీల్దార్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 5) మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పివిఎస్ కళ్యాణ్ (50) శనివారం గుండెపోటుతో మరణించారు. రెండు సంవత్సరాలుగా మండలంలోని రెవెన్యూశాఖలో భాద్యతలు నిర్వహిస్తూ మృతుడు శనివారం విధుల్లో ఉండగా గుండెపోటుకు గురవటంతో కుప్పకూలిపోయారు. దీంతో సహచర సిబ్బంది అంబులెన్స్‌లో చీరాల అసుపత్రికి తరలించినా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునిది బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి కాగా అతనికి భార్య, కుమారుడు కలరు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు సహ ఉద్యోగులతో స్నేహంగా మెలుగుతూ అందరి అభిమానాన్ని చూరగున్నారని అతని సహోద్యగులు తెలిపారు. మృత్యుని మరణ వార్త తెలియగానే రెవెన్యూ కార్యాల సిబ్బంది, ఇతర ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. అతని మృతి పట్ల తహశీల్దార్ జె ప్రభాకరరావు, రెవెన్యూ సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతి, సంతాపన్ని వారి కుటుంబానికి తెలియజేశారు.

అంగనవాడి కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 5) ఈ నెల 5వతేదీ బల్లిపల్లి అంగనవాడి కేంద్రంలో "ఉపాధ్యాయ దినోత్సవం" ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్వతి మాట్లాడుతూ భారతదేశంలో 1962 సంవత్సరము సెప్టెంబర్ 5వ తేదీ నుండి భారతదేశ మాజీ రాష్ట్రపతి ప్రముఖ విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపు కుంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువులు అందించే సేవలను, త్యాగాలను గురించి వారికి కృతజ్ఞతలు తెలిపే పవిత్రమైన రోజు అని, రాధాకృష్ణన్ కోరికతోనే ఆయన పుట్టినరోజును వ్యక్తిగతంగా వేడుక కాకుండా ఉపాధ్యాయులందరినీ గౌరవించే రోజుగా మార్చారని గురువులందరికీ వందనాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు యం వెంకటేశ్వరరెడ్డి, ఆదిరెడ్డి, అంగన్వాడీ టీచర్ షేక్ షర్మిల, పిల్లలు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా దివ్వెల కోటేశ్వరరావుకు అవార్డు

ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దివ్వెల కోటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5) ఉపాధ్యాయ వృత్తిలో సుమారు 29 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న దివ్వెల కోటేశ్వరరావు ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా అవార్డు అందుకున్నారు. ఆయన గత 29 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఏపీ అగ్రహారం (హెచ్ఎంపాడు మండలం), అంకెపల్లి, కెల్లంపల్లి, దుగ్గిరెడ్డిపాలెం, మర్రిపూడి, రాజుపాలెం (పొదిలి మండలం) తదితర ప్రాంతాల్లోని పాఠశాలల్లో విశేష సేవలందించారు. ప్రస్తుతం ఆయన మర్రిపూడి మండలంలోని గుండ్లసముద్రం వీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. ఆయన సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కడం పట్ల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పూర్వపు మరియు ప్రస్తుత విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి యన్‌జిఓ అసోసియేషన్ ధన్యవాదములు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఎటువంటి ధర్నాలు లేకుండా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భాద్యతాయుతంగా వ్యవరించి ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారంలో కీలక భూమిక పోషించిన యన్‌జిఓ అధ్యక్షులు, జేఏసి చైర్మెన్ సాగర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మంగళగిరి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో ఉద్యోగుల సమస్యల పై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఒంగోలు యన్‌జిఓ హోమ్‌లో ఉద్యోగులు ఆనందోత్సహాల మధ్య జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు

12వ పీఆర్‌సీ నియామకానికి అంగీకారం. రెండు డిఎలు 2026 చెల్లింపు కు అంగీకారం. ఒక సరెండర్ లీవ్ చెల్లింపు చేయడానికి అంగీకారం. పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్ చెల్లింపు. పెన్షనర్ల కు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ నుంచి ఇచ్చేందుకు నిర్ణయం 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పెన్షర్లకు వర్తింపు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్. వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల నేరుగా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కు చెల్లింపు చేసి హెల్త్ కార్డ్స్ వినియోగం సరళీతరం. సచివాలయ ఉద్యోగుల సోషనల్ ఇంక్రిమెంట్ల ఫైల్ స్పీడ్ చేసి త్వరలో చర్యలు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ఇటువంటి ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయటలో కీలక పాత్ర వహించిన ఏపీ యన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి డివి రమణకు ముఖ్యంగా ఎటువంటి ధర్నా కార్యక్రమం జరుగకుండా ఇటువంటి ఉద్యోగ అనుకూల నిర్ణయాలు రాబట్టడం ఏపీ యన్‌జిఓ అసోసియేషన్ నాయకత్వంకు మాత్రమే సాధ్యమైందన్నారు. బాధ్యతాయుతమైన ప్రధాన వ్యవస్థగా వ్యవహరించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధించిన ఏపీ యన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ విద్యాసాగర్‌కి, జనరల్ సెక్రటరీ డివి రమణలకు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె శివకుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి కృష్ణ కిషోర్, జిల్లా సహధ్యక్షులు యం వెంటేశ్వరరావు, ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్, పి రామాంజనేయులు, బి విజయ్ కుమార్, ఆర్ దీపక్ కుమార్, కె కోటేశ్వరమ్మ, సంయుక్త కార్యదర్శులు మాగం శ్రీనివాసరావు, దామా వెంటేశ్వరరావు, డి మధుసూదనరెడ్డి, కె రాజేష్‌బాబు, వి హరిబాబు, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి మాధవి, ప్రకాశం జిల్లా కన్వీనర్ సిహెచ్ శిరీష, ఒంగోలు పట్టణ 1వ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కె మంజేష్, షేక్ మగ్దుమ్ షరీఫ్, పి శ్రీనివాసరావు, షేక్ జిలానీ, యస్ నారాయణమ్మ, పి వెంకటేశ్వర్లు, డి అంకబాబు, షేక్ కరీముల్లా, జి లక్ష్మణ్, కే రత్నాకర బాబు, మహిళా విభాగ సభ్యులు, ఉద్యోగులు ఆనందోత్సాహాల మధ్య పాల్గొన్నారు.





గురువుల గౌరవం పెంచిన మహాత్ముడు సర్వేపల్లి రాధాకృష్ణన్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5) పొదిలి పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదార్ వలి మాట్లాడుతూ గురువుల గౌరవం పెంచిన మహాత్ముడు సర్వేపల్లి రాధాకృష్ణ అని, ఆయన కీర్తి ప్రతిష్టలను, దేశానికి చేసిన సేవలను, ఆయన గొప్పతనాన్ని కవిత గానములో చదివి వినిపించారు. సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాదుల్లా ఉపాధ్యక్షులు డిఎల్ నరసింహారావు గారు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను, ఆయన చేసిన సేవలను, కీర్తి ప్రతిష్టల గురించి వివరించారు.. జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి ఆనాటి గురువులు, ఈనాటి గురువుల వ్యత్యాసాన్ని వివరిస్తూ పూర్వపు గురువులు ఆచరించిన విధానాలను నేటి గురువులు పాటించి రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, బాదుల్లా, మదార్ వలి, డిఎల్ నరసింహారావు, మోహన్‌రావు, సుదర్శనరెడ్డి, శ్రీధర్, గురుస్వామి, జె యల్ శాస్త్రి, హుస్సేన్ ఫాచ్చా, గోవిందయ్య, భాషా మొహిద్దిన్, ముల్లా జిల్లాని, గౌస్ సందాని, షేక్ జిలాని, కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, కేసర శ్రీనివాసరెడ్డి, డివి సుబ్బారావు, చిలక మోహన్, ఫకీర్ అహ్మద్, ఆశా, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవతి భగవన్నారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు

(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, సెప్టెంబర్ 5)

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణని మంగళగిరిలోని ఆయన నివాసంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, ప్రముఖ ఐటీ వింగ్ అధినేత (బెంగళూరు) సొల్లేటి వెంకటరమణ దంపతులు, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గురుప్రసాద్, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు తులసి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో ఆర్యవైశ్య సమాజ శ్రేయస్సు, సంఘ విస్తరణ, రాబోయే రోజుల్లో చేపట్టబోయే వివిధ సంక్షేమ, సేవా కార్యక్రమాలపై రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణతో ప్రతినిధులు పలు విషయాలను చర్చించారు. ఆర్యవైశ్యుల ఐక్యతకు, వికాసానికి దేవతి భగవన్నారాయణ అందిస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు కొనియాడారు.











ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

06.09.26 ఆదివారం



6న సుంకేసుల గ్రామ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

7న నిత్యావసరాల పంపిణీ

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 5)

వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసిత సుంకేసుల గ్రామానికి చెందిన ఆర్ అండ్ ఆర్ పరిహారం అందుకున్న గ్రామ వాసులకు అందిరికీ, కలనూతల గ్రామానికి చెందిన కొందరికి మార్కాపురం మండలంలోని గోగులదిన్నె పునరావాస కాలానీలో, అదే విధంగా పెద్దారవీడు మండలం తోకపల్లి పునరావాస కాలానీ ఇలాఖాలో ఈ నెల 6వ తేదీన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ ▶4లో



రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మువ్వా రాధిక

సిఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా పురస్కారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

గురు పూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం పంపిణీ కార్యక్రమం శనివారం తాడేపల్లిలో నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చేతులు మీదుగా పివిఆర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మువ్వా రాధిక పురస్కారం ▶4లో

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం

9, 10, 11 తేదీలలో నియోజక వర్గాల స్థాయిలో సన్నాహక సమావేశాలు

పార్టీ కార్యకర్తలందరికీ గుర్తింపు కార్డులు

వెన్నుపోటుల పార్టీ టిడిపి

సూపర్ సిక్స్‌లో ఏ హామీని సక్రమంగా అమలు చేయలేదు

నిత్యావసర వస్తువుల ధరలకు హద్దే లేదు

మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు ధ్వజం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 5)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో వైసీపీ విజయాల ప్రభంజనం సృష్టించేందుకు సిద్ధంగా ఉందని వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో



కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 9,10,11వ తేదీలలో నియోజక వర్గ స్థాయిలలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి కార్యకర్తకు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులు కూడా అందజేయటం జరుగుతుందన్నారు. కూటమిది వెన్నుపోటు పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడవటం తప్ప . సూపర్ సిక్స్ పధకాల అమలులో కూటమి పూర్తిగా విఫలమయ్యిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ. 18 వందలు, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు నిరుద్యోగ బృతి వంటి అనేక పధకాలకు చంద్రబాబు పంగ నామాలు పెట్టారన్నారు. వైసీపీ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు కొద్దిగా పెరిగినా నానా రాద్దాంతం చేసిన టిడిపి నేడు ఆపార్టీ చేస్తున్నదేమిటో చెప్పాలపన్నారు. బియ్యం, ఉల్లిపాయలు, నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి వైఫల్యాలను ప్రచారంలో ప్రజల ముందు ఎండగడతామన్నారు. వైసీపీ పాలన గురించి వివరిస్తామన్నారు. ఈసందర్భంగా శాసన మండలి వైస్ చైర్మన్‌గా జిల్లా వాసిని ఎంపిక చేసినందుకు జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎంపికైన తూమాటి మాధవరావును అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కెపి నాగార్జునరెడ్డి, ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, ▶4లో

మన ఆలోచనలను ఆచరణ వైపు మళ్ళించే మార్గనిర్దేశకులు గురువులే

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 5)



మన ఆలోచనలను ఆచరణ వైపు మళ్ళించే మార్గనిర్దేశకులు గురువులేనని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగిన జిల్లాస్థాయి గురుపూజోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పి విజయ్ కుమార్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డిలతో కలిసి ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమగ్ర ఎదుగుదలలో గురువుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. తనకు కూడా చదువుకునే రోజులలో విదేశాలకు వెళ్లాలనే కోరిక ఉండేదని, అయితే దానికంటే ప్రజలకు ఎక్కువ సేవ చేసే అవకాశం ప్రభుత్వ ఉద్యోగం ద్వారా వస్తుందని గురువులు తనకు చెప్పారని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలోనూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. లీప్ యాప్ ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రభుత్వం నిరంతరం గమనిస్తూ ఉందన్నారు. ఆయా విషయాలను పరిగణలోకి తీసుకుని ఉపాధ్యాయులు సైతం బోధనపై మరింత దృష్టి సారించడం వలన ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో ప్రకాశం జిల్లా నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని టీచర్లకు కలెక్టర్ సూచించారు. ఎంపీ మాట్లాడుతూ సవాళ్లతో కూడిన విద్యా శాఖను తీసుకుని మంత్రి లోకేష్ సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేలా మంత్రిగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, తీసుకువచ్చిన సంస్కరణలే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ముందు ' నో అడ్మిషన్ ' బోర్డులు పెట్టడమే విద్యా శాఖలో సాధించిన పురోగతిని ప్రస్ఫుటం చేస్తున్నట్లు తెలిపారు. రియాజ్ మాట్లాడుతూ సమాజంలో జీవిత పాఠాలను నేర్పేది గురువులేనని అన్నారు. అందుకే విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కాశిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గురువులు సదాస్మరణీయులని అన్నారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ నిపుణులు, నిధులు పుష్కలంగా ఉండేది ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్నారు. గతానికి భిన్నంగా నేడు ప్రైవేటు స్కూళ్లు కూడా ప్రభుత్వ పాఠశాలలతో ▶4లో



ఫీడర్ కెనాల్‌లో ఇద్దరు యువకులు గల్లంతు

కటకానిపల్లి వెలిగొండ ప్రాజెక్ట్ వద్ద ప్రమాదం

కాలువలో ప్రవహిస్తున్న నీటిని చూసేందుకు వెళ్లి ప్రమాదం


గల్లంతైన యువకులు కట్టకానిపల్లి గ్రామానికి చెందిన

పుప్పాల రాజ్ కుమార్, పుప్పాల వినయ్‌గా గుర్తింపు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 5)

పెద్ద దోర్నాల మండలంలోని గంటవానిపల్లె దగ్గర గత నెల 31వ తేదీన చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేసిన వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్‌లో ఈత కోసం దిగిన పెళ్లి కుమారుడు పుప్పాల రాజ్ కుమార్ (22), అతని చిన్నాయన కుమారుడు పుప్పాల వినయ్(23) అనే యువకులు గల్లంతయ్యారు. వారితో పాటు వెళ్లిన మరొకరు ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు తెలిసింది. వీరు కటకానిపల్లె ఎస్సీపాలెం కు చెందిన వారు. రాజ్ కుమార్‌కు కంభం మండలం మాగుటూరు కు చెందిన యువతితో వివాహ నిశ్చయమైంది. ఈ నెల 7వ తేదీన వివాహం జరగనుంది. పెద్ద ఆవులయ్య, జానీలకు రాజ్ కుమార్ ఏకైక కుమారుడు. గల్లంతయిన రాజ్ కుమార్‌కు చెందిన చిన్నాయన కుమారుడు వినయ్ కుమార్‌తో పాటు ఏడు మంది ఫీడర్ కెనాల్ చూసేందుకు వెళ్లారు. అక్కడ వీరు ఫీడర్ కెనాల్‌లో దిగడం వలన ఈ సంఘటన జరిగింది.





పెళ్లి పీటలు ఎక్కాల్సిన వేళ విషాదం

పుప్పాల రాజు – నేడు పెళ్లి జరగాల్సిన వేళ
నల్లమల సాగర్ కాలువలో గల్లంతయ్యాడు.
అతనితో పాటు పుప్పాల వినయ్ కూడా గల్లంతయ్యాడు.
ఇద్దరూ కటకానిపల్లి గ్రామానికి చెందినవారు.
రేపు పెళ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో
ఇప్పుడు ఆందోళన, విషాదం నెలకొంది.
పుప్పాల రాజు, పుప్పాల వినయ్
ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది...

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జి అంకయ్య, సెప్టెంబర్ 5)



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది

మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

మార్కాపురం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 5)

సమాజ శ్రేయస్సుకు, నవసమాజ నిర్మాణానికి ప్రా పునాది వేసేది ఉపాధ్యాయులేనని, వారి పాత్ర అత్యంత బాధ్యతాయుతమైనదని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పేర్కొన్నారు. శనివారం మార్కాపురంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ▶4లో



6న సుంకేసుల గ్రామ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

సునీత తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందుకున్న వారు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరై ఇళ్ల పట్టాలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా 7వ తేదిన నిత్యావసరాలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ముప్వా రాధిక సిఎం చంద్రబాబునాయుడు చేతులమ మీదుగా పురస్కారం

అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఆమెను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు మరిన్ని సద్గుణాలు నేర్పించి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళేలా కృషి చేయాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం



అద్దంకి ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మన ఆలోచనలను ఆచరణ వైపు మళ్ళించే మార్గనిర్దేశకులు గురువులే

పోల్చుకుని పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. 16 వేలకు పైగా టీచర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందని, టీచర్లను బోధనేతర విధుల నుంచీ తప్పించిందని గుర్తు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి సివి రేణుక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 72 మంది ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్, ఎంపీ, ఇతర ప్రముఖులు సన్మానించారు. ఈ గురుపూజోత్సవంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డిప్యూటీ విద్యాధికారులు రవి, రంగయ్య, సమగ్ర శిక్ష ఏపీసీ అనిల్ కుమార్, డిసిఈబి కార్యదర్శి శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది



ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల స్థానం అగ్రగణ్యమైనదని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించడమే కాకుండా మంచి క్రమశిక్షణ, సన్మార్గంలో నడిచేలా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకొస్తూ, విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. నాణ్యమైన విద్యనందించడమే కాకుండా విద్యార్థులకు భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని కోరారు. అనంతరం, జిల్లా వ్యాప్తంగా విద్యాబోధనలో విశేష సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులకు "జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల" ను కలెక్టర్ ఘనంగా అందజేశారు. వారిని శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు, విద్యాశాఖ ఇతర ఉన్నతాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు మైదుకూరు, వనిపెంట పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 5)

మైదుకూరు పట్టణంలోని 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో అత్యవసర మరమ్మతు పనుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు సబ్ డివిజన్ అధికారి ఏఈఈ శ్రీకాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:15 గంటల వరకు మైదుకూరు పట్టణం మొత్తంతో పాటు, ఈ ఉపకేంద్రం ద్వారా విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు, వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అలాగే వనిపెంట సెక్షన్ పరిధిలోని 11కేవీ పప్పనపల్లి ఫీడర్‌లో కూడా మరమ్మతు పనులు చేపడుతున్నందున ఆ ఫీడర్ పరిధిలోని గ్రామాలు, వ్యవసాయ మోటార్లకు కూడా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:15 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. కావున వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్‌శాఖకు సహకరించాల్సిందిగా కోరారు.

రాజకీయ నిరుద్యోగులు అంటే ప్రతిపక్ష పార్టీలే ఎమ్మార్పీఎస్ కాదు

ఎంపీ లావు వ్యాఖ్యలను వక్రీకరించి మాట్లాడటం తగదు
ఎస్సీ వర్గీకరణ ఉద్యమం పట్ల మాకు గౌరవం ఉంది
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 5)

రాజకీయ నిరుద్యోగులు అంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చెందిన వారేనని, ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ స్పష్టం చేశారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడటం తగదని అన్నారు. వ్యాఖ్యలను పూర్తి సందర్భంలో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాతులూరి కుమార్ మాట్లాడారు. చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన దళితులు ఆటోలో ప్రయాణిస్తుండగా బస్సు ఢీకొన్న ఘటనలో ఎనిమిది మంది మృతి చెందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఘటనాస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారని తెలిపారు. మరుసటి రోజు ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కూడా బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలిచారని చెప్పారు.

ప్రభుత్వం వెంటనే స్పందించింది

ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం వెంటనే స్పందించిందని సాతులూరి కుమార్ తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేతల కృషిని కూడా ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేసే సమయంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలపై ప్రస్తుతం వివాదం నెలకొన్న నేపథ్యంలో సాతులూరి కుమార్ స్పందించారు. ఎంపీ చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్ష రాజకీయ పార్టీలను ఉద్దేశించినవేనని, వాటిని ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి లేదా ఆ సంస్థ నాయకులకు ఆపాదించడం సరికాదని అన్నారు. ఒక నాయకుడు చేసిన వ్యాఖ్యలను సందర్భం నుంచి విడదీసి చూడటం వల్ల అపార్థాలు తలెత్తుతాయని, పూర్తి సందర్భాన్ని పరిశీలించిన తర్వాతే స్పందించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమం పట్ల గౌరవం



ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 32 ఏళ్లుగా సాగిస్తున్న ఉద్యమం పట్ల తమకు గౌరవం ఉందని సాతులూరి కుమార్ తెలిపారు. దళిత సామాజిక చైతన్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముఖ్యమైన పాత్ర పోషించిందని పేర్కొన్నారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆ ఉద్యమం చేసిన పోరాటాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా గుర్తించాలని కోరారు. సామాజిక ఉద్యమాలు, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు తమ తమ స్థాయిలో దళితుల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్, ఇంజనీరింగ్ విద్యా అవకాశాలు కల్పించడం, దళిత యువత వ్యాపార రంగంలో ఎదగడానికి ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రాధాన్యత ఇస్తున్నారని సాతులూరి కుమార్ తెలిపారు. విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత ద్వారా దళిత కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని చెప్పారు.

దళితుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి బుల్లెద్దుల ప్రకాష్‌బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. దళితుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల కృషిని కూడా సానుకూల దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉందన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల వాసు మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మార్పీఎస్‌లో కార్యకర్తగా పనిచేశానని తెలిపారు. ఆ ఉద్యమం పట్ల తనకు గౌరవం ఉందన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలను సందర్భానుసారంగా అర్థం చేసుకోవాలని సూచించారు. భిన్నాభిప్రాయాలు ఉన్నప్పుడు పరస్పర చర్చ, అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. దళిత విద్యార్థుల విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సామాజిక ఉద్యమాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని మాచర్ల వాసు అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ విభేదాల కంటే దళిత సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుల విజయ్, పల్నాడు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి ఆదిరాల ప్రసాద్‌తో పాటు ఖమ్మంపాటి బాబు, దొడ్డ చందు, పాలెపోగు ముత్తయ్య, కడియం కిషోర్, కేతిపల్లి రాములు, బుల్లెద్దుల లోకేష్, కుక్కమూడి సాగర్, ఎలకపాటి చినబాబు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాల ఎన్‌సిసి సెలెక్షన్స్‌కు 37 మంది విద్యార్థుల ఎంపిక



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 5)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలోని ఎన్‌సిసి యూనిట్ 186 సిఓవై నందు, 34 (ఏ) ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో 2025 విద్యా సంవత్సరానికిని ఎన్‌సిసి సెలెక్షన్స్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం తెలియజేసారు. ఎన్‌సిసి ఎఎన్ఓ కెప్టెన్ అనిల్ నేతృత్వంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఈ ఎంపిక ప్రక్రియ శుక్రవారం నిర్వహించగా మొత్తం 120 మంది విద్యార్థులు ఎంపికలో పాల్గొనగా వారిలో 37 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. వీరి ఎస్‌డి మేల్ 27 మంది కాగా ఎస్‌డబ్ల్యు ఫిమేల్ 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం తెలియజేశారు. 34 (ఏ) ఆంధ్రా బెటాలియన్ అధికారులు సుబేదార్ మేజర్ సోమేష్, జెసిఓలు సుఖ్వీందర్ సింగ్, ఇంద్రజిత్ సింగ్ లు ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ , ప్రతిభ కనబరిచి ఎన్‌సిసికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ డానియల్, ఎన్‌సిసి ఎఎన్ఓ కెప్టెన్ అనిల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల సమస్యల పై విజయవాడలో సెప్టెంబర్ 7న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా

సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు జయంతి బాబు పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)

వర్జినియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పిన కోసం, అపరాధ సుంకం రద్దు, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ఈనెల 7న ఉదయం 10 గంటలకు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించినట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు జే. జయంతి బాబు తెలిపారు. ఈరోజు 27వ పొగాకు వేలం కేంద్రం పరిధిలోని వలేటివారిపాలెం, చుండి, శాఖవరం గ్రామాలలోని రైతులతో సమావేశాలు జరిగాయి. ఈ మీటింగ్ లలో జే. జయంతి బాబు, వి హనుమారెడ్డి పాల్గొని మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ గత నాలుగు నెలలగా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని చేసిన ఆందోళనలను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదని వివరించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు మేలు జరిగే ఏ చర్యను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపారు. ప్రభుత్వం నిర్వాకం వల్ల పొగాకు రైతులకు రోజు, రోజుకు ధరలు దిగజారిపోతున్నాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఖర్చులు పెరిగి, సక్రమంగా ధరలు రాక పోవటంతో, కూలీలకు కూడా డబ్బులు చెల్లించలేక రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అందుకే గత్యంతరం లేక తక్కువ ధరలకే పొగాకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు రైతు నెత్తిన వేయడానికి బోర్డు సిద్ధమైందని తెలిపారు. ఇది రైతులపై అదనపు భారమేనని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన బేరన్ కు 50 వేలు వడ్డీ లేని రుణం, కేజీకి ?10 బోనస్ ప్రకటించింది. అది నేటికీ అమలకు నోచుకోవటం లేదన్నారు. అందుకు సంబంధించిన నిధులను ప్రభుత్వం కేటాయించలేదన్నారు. కనుక పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని,పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈనెల 7న విజయవాడలో జరిగే ధర్నాకు వలేటివారిపాలెం మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు మాదాల రమణయ్య, రావుల లక్ష్మి,వాసు, స్థానిక రైతులు కామినేని శ్రీనువాసులు, ఇన్నమూరి కృష్ణయ్య, చెరువుపల్లి సాంబయ్య, గురజాల ప్రసాద్, వలేటి నరసింహం, వడ్లముడి శ్రీహరి, వడ్లమూడి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
5 | 06.09.26 ఆదివారం

ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 5)

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి ఎంతో ఆదర్శమని సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం శర్మ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు, కళాశాల అధ్యాపక బృందానికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు, సర్వేపల్లి రాధాకృష్ణ న్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించి చెప్పారు. విలువలతో కూడిన విద్యను అందించడం శర్మ కళాశాల లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు విద్యార్థులు కళాశాలలో ఫ్రెషర్స్ డే జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రి ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావుతో పాటు కళాశాల అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.

సంపూర్ణ ఆరోగ్యంకై పోషక విలువలతో కూడిన ఆహారం తిసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 5)

శనివారం ఉదయం ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా స్థానిక అంగన్వాడి సెంటర్ నందు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలంటే పోషక విలువలతో కూడిన సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడం బాల్యం నుండే అలవాటు చేసుకోవాలని, మనం తినే ఆహారంలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వులు, విటమిన్స్, ఖనిజ లవనాలు అన్ని సమపాళ్లలో ఉండాలని, అప్పుడే మానవ దేహానికి అవసరమైన అన్ని రకాల పోషకాలు లభించి, మనిషి ఆరోగ్యవంతునిగా ఉంటాడని, కానీ మారుతున్న జీవనశైలి నేపథ్యంలో పిన్న వయస్సు నుండి పెద్దల వరకు, అందరూ ఎక్కువగా ఫాస్ట్ఫుడ్స్ మరియు జంక్ ఫుడ్స్(చిరుతిండ్లు)కు అలవాటు పడిపోయారని, దాంతో మన దేహానికి అవసరమైన దానికన్నా ఎక్కువ కేలరీలు తీసుకోవడం మరియు శారీరక శ్రమ లేకపోవడం వల్ల అధిక బరువు, ఊబకాయం మరియు హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలతో బాల్యం నుండే బాధపడుతున్నారని, కావున ప్రతి ఒక్కరూ బాల్యం నుండే హితాహారాన్ని తీసుకోవాలని, చిన్నపిల్లలు ప్యాకెట్ చిరుతిండ్లను వీలైనంతవరకు బాగా తగ్గించి, అంగన్వాడి సెంటర్లో రోజూ అందించే పౌష్టికాహారమైన కోడిగుడ్డు, పాలు వంటి ఆహార పదార్థాలను పారేయకుండా తినాలని, అలాగే తల్లిదండ్రులు కూడా వీలైనంతవరకు లేదా కనీసం తమ పిల్లల నైనా ఫోన్ మరియు చిరుతిండ్లకు దూరంగా ఉంచి, వారిలో పౌష్టికాహారాన్ని మరియు వ్యాయామ ధోరణి ప్రోత్సహించాలన్నారు. అనంతరం పిల్లలకు తొలి గురువు మరియు వారి ఉజ్వల భవిష్యత్తులకు పునాదులు వేసే అంగన్వాడీ టీచర్స్ అందరికీ టీచర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అందిస్తున్న నిస్వార్థమైన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలశ్యామల, ఆయా, అంగన్వాడీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న శివాపురం రమేష్ బాబు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 5)

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన శివాపురం రమేష్ గిద్దలూరు పట్టణం పి ఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్లో పిఎస్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం టీచర్స్ డే సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయ వృత్తిలో మేటి సేవలందిస్తున్న టీచర్లకు ప్రోత్సాహక ప్రశంస పత్రాలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందిస్తారు. ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయుని కేటగిరీకి ఎంపికైన శివాపురం రమేష్ బాబు మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత, జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావులు ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే ప్రశంస ప్రోత్సాహక అవార్డును శివాపురం రమేష్ బాబుకు అందించారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న రమేష్ బాబుకు గ్రామ ప్రజలు, మిత్రులు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం

నలదలపూరులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం

రూ.1.75 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 5)

రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా వలేటివారిపాలెం మండలం నలదలపూరు గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత 1.75 కోట్ల రూపాయలతో గ్రామంలో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లు, గ్రామం నుంచి దప్పలంపాడు వెళ్లే వైపు నిర్మించిన తారురోడ్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ రెండేళ్లలో నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకంద్వారా, గ్రామంలో 17 మందికి రూ.12 లక్షలను అందించామని తెలియజేశారు. పురాతన రంగనాయక స్వామి ఆలయ నిర్మాణానికి సిజిఎఫ్ ద్వారా సుమారు కోటి రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పారు. నియోజకవర్గంలో చెరువులు, పంట కాలువలను రూ.15 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు, ఇళ్ల స్థలాలు, తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరగా త్వరలోనే పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రూ.20 లక్షలు కేటాయించామని నాగేశ్వరరావు చెప్పారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నందుకు, కూటమి ప్రభుత్వం పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. కందుకూరు ప్రజలు ఎప్పుడూ చూడని అభివృద్ధి నియోజకవర్గంలో జరుగుతోందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులకు విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు అత్తోట సురేష్, చెరువు నీటి సంఘం అధ్యక్షులు అత్తోట రవి, మన్నం కృష్ణ, నవులూరి కృష్ణయ్య, మన్నం మహేశ్వరరావు, సుబ్బారావు, బత్తిన నరేష్, పొన్నగంటి రామయ్య, అత్తోట యానాది, వెంకటేశ్వర్లు, అల్లం ప్రసాదు, దువ్వూరి లక్ష్మయ్య, బుజ్జి, సుధీర్, రమేష్, కోలా రమణయ్య, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.







బాపిరెడ్డి ఇందిరాదేవికి ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, సెప్టెంబర్ 5)

మండలంలోని పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న బాపిరెడ్డి ఇందిర ఉత్తమ ప్రధానో పాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని రిమ్స్ ఆడిటోరియంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక, ఒంగోలు డిప్యూటీ డిఈఓ ఈవి రంగయ్య శాలువా మెమెంటో సర్టిఫికెట్ బొకేలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. బాపిరెడ్డి ఇందిరాదేవి పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలిగా విధుల్లో చేరిన నాటి నుండి విద్యార్థుల సంఖ్య పెంచడంలోనూ, 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంలోనూ, సైనింగ్ స్టార్స్ విద్యార్థులను తయారు చేయడంలోనూ, ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలు విద్యార్థులు పొందుటకు చూపిన నిబద్ధత పట్టుదల ప్రత్యేక శ్రద్ధ అంకితభావం కనపర్చిన సందర్భంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందజేశారు. తనకు ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు మరింత బరువు బాధ్యతలను పెంచినదని తెలియజేశారు. ఈ సందర్భంగా పచ్చవ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.









మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఎన్నికలు, వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గ్రామసభ నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 5)

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో కాలనీవాసులకు శాంతిభద్రతలు మత సామరస్యం మరియు ప్రజా భద్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రమణారెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులంతా ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. మండప నిర్వాహకులు, ప్రజలు వినాయక చవితి వేడుకలను నిబంధనలకు లోబడి అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని స్వయం నిర్ణయాలు తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని హెచ్చరించారు. ప్రజలందరూ పరస్పర సోదరభావంతో మెలగుతూ ఎన్నికలను పండుగలను విజయవంతంగా మరియు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు, ఇందిరమ్మ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్షరం మనిషికి వెలుగు.. అక్షరాస్యత సమాజానికి వెలుగు



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టెంబర్ 5)

అక్షరం మనిషి జీవితానికి వెలుగునిస్తే అక్షరాస్యత సమాజ అభివృద్ధికి మార్గం చూపుతుందని ఉల్లాస్ కన్వీనర్ టి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 8న నిర్వహించనున్న 60వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొరిశపాడు వెలుగు కార్యాలయంలో ఏపీఎం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాణిక్యాలరావు మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యులైనప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కొరిశపాడు మండలాన్ని నిరక్షరాస్యులు లేని మండలంగా తీర్చిదిద్దేందుకు మహిళలు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఉల్లాస్ కన్వీనర్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి గౌరవ వేతనం ఆశించకుండా వాలంటీర్ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులకు విద్యాబోధన చేస్తున్న వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అక్షర ఆంధ్ర యాప్ రిజిస్ట్రేషన్లో అద్దంకి నియోజకవర్గం జిల్లాలో ముందంజలో ఉండటం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గాన్ని నిరక్షరాస్యులు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, వీఓఏలు, వాలంటీర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మల్లవరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 5)

మండలంలోని మల్లవరం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన పునఃనిర్మాణానికి శనివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మార్నేని రాఘవ, పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), మండవ మురళీకృష్ణ, మందపల్లి శ్రీనివాసరావుతో పాటు దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.









సీడ్ బాల్స్‌తో పచ్చదనానికి బాటలు
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
వల్లాపల్లి, వలపర్ల కొండలపై మొక్కల పెంపకానికి శ్రీకారం



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, సెప్టెంబర్ 5)

అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీడ్ బాల్స్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి వల్లాపల్లి, వలపర్ల కొండలపై విసిరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా సీడ్ బాల్స్‌ను కొండ ప్రాంతాల్లో వేశారు. ఈ కార్యక్రమంలో రావి, మర్రి, చింత, కుంకుడు విత్తనాల సీడ్ బాల్స్ ను అడవిలో విసిరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, సీడ్ బాల్స్ తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఎర్ర మట్టి, బంక మట్టి, ఆవు పేడ, ఆవు పంచకంతో పేస్ట్ ల తయారుచేసి దానిని బాల్స్ చేసి ఆ బాల్స్ లో వివిధ రకాల విత్తనాలను మిళితం చేసి గుండ్రటి బంతుల ఆకారంలో వీటిని తయారు చేస్తారని పేర్కొన్నారు. దీనిలో ఆవు మూత్రం, పేడ ఉండటం వల్ల పురుగులు విత్తనాల దరి చేరన్నారు. వీటిని వర్షాల సమయంలో ఖాళీ ప్రదేశాలు, కొండలు, అటవీ ప్రాంతాల్లో విసిరితే వర్షం నీటికి మట్టి కరిగి లోపలున్న విత్తనాలు మొలకెత్తుతాయని తెలిపారు. ఎలాంటి ప్రత్యేక శ్రమ, ఖర్చు లేకుండా ఈ పద్ధతిలో మొక్కలు పెంచవచ్చని పేర్కొన్నారు. ఈ బాల్స్ నూటికి నూరు శాతం సక్సెస్ రేట్ ఉందన్నారు. విత్తనాలను మొలకెత్తడం వల్ల ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సీడ్ బాల్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, ఇవి భూమిలో తేమను నిలుపుకుని మొక్కల మనుగడకు దోహదపడతాయని, కొండ ప్రాంతాల్లో మట్టి కోతను నివారించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ పద్ధతిలో పెరిగే మొక్కలు స్థానిక పర్యావరణ వ్యవస్థకు అనుకూలంగా ఉంటాయని, వన్యప్రాణులకు కూడా ఆవాసాన్ని, ఆహారాన్ని అందిస్తాయని వివరించారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు పచ్చని భూమిని అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మొక్కలు పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం వంటి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా అటవీ విస్తీర్ణం పెరిగి, రాబోయే వర్షాకాలంలో కొండ ప్రాంతాలన్నీ పచ్చదనంతో నిండిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి రమేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 5)

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనిలో భాగంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంతోపాటు వారి భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తూ ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవతి భగవన్నారాయణ సేవలు అత్యంత అభినందనీయం
కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లం కొండు వెంకటరమణ

(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, సెప్టెంబర్ 5)

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ అందిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ఎంతో ప్రశంసనీయమని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ కొనియాడారు. భగవంతుని సేవలో తరిస్తూనే, సమాజ హితమే ధ్యేయంగా ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిరుపమానమైనవని పేర్కొన్నారు. శనివారం కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి, పానకాల నరసింహస్వామి, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు.దేవతి భగవన్నారాయణ చొరవతోనే తమకు సులభంగా ప్రోటోకాల్ దర్శన భాగ్యం లభించిందని, ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ఆలయంలో దర్శనం కావాలన్నా ఆయన వెంటనే స్పందిస్తూ భక్తులకు అండగా నిలుస్తున్నారని నాయకులు తెలిపారు.





దేవతి భగవన్నారాయణ సుమారు రూ.70 లక్షలతో భోజనశాల :

మంగళగిరికి వచ్చే వేలాది మంది భక్తులకు నిత్యాన్నప్రసాద సౌకర్యం కల్పించేందుకు దేవతి భగవన్నారాయణ తమ కుటుంబ సమేతంగా దాదాపు రూ. 70 లక్షల వ్యయంతో ఒక అత్యాధునిక భోజనశాల షెడ్డును నిర్మించి ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ వైశ్యునికి, ఏ కష్టం వచ్చినా "నేనున్నాను" అంటూ ముందుండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా, కులమతాలకు అతీతంగా ఆయన అందిస్తున్న మానవతా సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందరి ఆదరాభిమానాలను, ప్రశంసలను చూరగొన్నాయి. నిత్యం ప్రజాసేవలో పరితపించే దేవతి భగవన్నారాయణకు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం తరపున పూలబొకే, పట్టు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఆయన తన మహోన్నత సేవలను ఇలాగే కొనసాగించాలని, రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు మరింతగా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణతో పాటు ఐటీ వింగ్ ప్రముఖ కాంట్రాక్టర్ సొల్లేటి వెంకటరమణ, జిల్లా సెక్రెటరీ సీవీ నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలిశెట్టి ప్రసాద్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు తులసి నాగరాజా, తదితరులు పాల్గొన్నారు.







గురువుల సేవలు అమూల్యం
కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
ఉపాధ్యాయులకు ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 5)

మాతా పితృల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదేనని, సమాజ శ్రేయస్సుకు, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వాసవి అపార్ట్‌మెంట్ నందు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యా రంగానికి విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో అత్యంత వైభవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, కేవి సుబ్బారావు, జిల్లా ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొలిశెట్టి నాగరాజా, జిల్లా సంక్షేమ కమిటీ వైస్ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, జిల్లా మహిళా మండలి ట్రెజరర్ దేవత లలిత ప్రముఖంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొలిశెట్టి శివప్రసాద్‌తో పాటు పబ్బతి చక్రపాణి, డి సుబ్బారావు, ఉరిమి సుబ్బారావు, చాటకొండు వెంకట సుబ్బారావు, చింతకుంట చెన్నకృష్ణ, చిన్ని వెంకటేశ్వర్లు, సౌజన్య లక్ష్మి, నాగజ్యోతి, భాగ్యలక్ష్మిలను సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టి జ్ఞానమనే వెలుగులను నింపే గురువులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని, భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయమని నాయకులు కొనియాడారు.





ఘణంగా ఉపాధ్యాయ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 5)

మండలంలోని చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సంవత్సరం రిటైర్డ్ అయ్యే ఫిజికల్ డైరెక్టర్ గంటా అంకమ్మను, ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. చివరిగా పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించేసారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు మరియు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఎస్ నరసింహారావు, పాఠశాల సెక్రెటరీ కుమార్, ఎన్‌సిసి ఉపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావు, కోటిరెడ్డి, సుధాకర్, రాము, నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్షరం మనిషికి వెలుగు...
అక్షరాస్యత సమాజానికి వెలుగు



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టెంబర్ 5)

అక్షరం మనిషి జీవితానికి వెలుగునిస్తే.. అక్షరాస్యత సమాజ అభివృద్ధికి మార్గం చూపుతుందని ఉల్లాస్ కన్వీనర్ టి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 8న నిర్వహించనున్న 60వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొరిశపాడు వెలుగు కార్యాలయంలో ఏపీఎం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాణిక్యాలరావు మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యులైనప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కొరిశపాడు మండలాన్ని నిరక్షరాస్యులు లేని మండలంగా తీర్చిదిద్దేందుకు మహిళలు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఉల్లాస్ కన్వీనర్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి గౌరవ వేతనం ఆశించకుండా వాలంటీర్ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులకు విద్యాబోధన చేస్తున్న వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అక్షర ఆంధ్ర యాప్ రిజిస్ట్రేషన్‌లో అద్దంకి నియోజకవర్గం జిల్లాలో ముందంజలో ఉండటం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గాన్ని నిరక్షరాస్యులు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, వీఓఏలు, వాలంటీర్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ హర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఏడుగుండ్లపాడులోని హర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థినులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ, ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్న అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది. ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే బోధించకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం మరియు బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని కూడా నేర్పిస్తారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఉపాధ్యాయ దినోత్సవం అనేది ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుని, వారి పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేసే ప్రత్యేకమైన రోజు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో అవసరం. విద్యార్థినులు తమ అధ్యాపకుల సూచనలు, సలహాలను పాటిస్తూ విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సంభాషణా నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి. అలాగే, విద్యార్థినులు తమ జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్రను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పుతూ, ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్న అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం అధ్యాపకులకు విద్యార్థినులు ప్రేమపూర్వకంగా బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేసి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

త్రాగునీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కార్యాచరణ

యద్దనపూడి, గన్నవరం, పోలూరు చెరువుల పరిశీలన

రాజుపాలెం మేజర్‌లో సాగర్ జలాల ప్రవాహంపై ఆరా

చెరువులన్నీ నీటితో కళకళలాడాలి

అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశం



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, సెప్టెంబర్ 5)

వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. సాగర్ జలాలను నియోజకవర్గంలోని అన్ని చెరువులకు మళ్లించి వాటిని నింపేందుకు ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా యద్దనపూడి, గన్నవరం, పోలూరు తదితర ప్రాంతాల్లోని చెరువులను ఎమ్మెల్యే ఏలూరి శుక్రవారం పరిశీలించారు. చెరువుల్లోకి చేరుతున్న నీటి పరిస్థితిని, సాగర్ జలాల ప్రవాహాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజుపాలెం మేజర్ వద్ద సాగర్ నీటి ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే.. నీరు ఏ మేరకు వస్తోంది, చెరువులకు తరలించే అవకాశాలు, అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. రాజుపాలెం మేజర్ పరిధిలో దర్శి , నాగరాజు పల్లి, మార్టూరు, రాజుపాలెం , జోన్నతాలి, కొణిదెన చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని అధికారులు ఆదేశించారు.సాగర్ జలాలు అందుబాటులో ఉన్నప్పుడే వాటిని సద్వినియోగం చేసుకుని చెరువులను నింపాలని, తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టిన ఉపయోగం లేదన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యకు ఆస్కారం లేకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని ఎన్ఎస్పీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఏలూరి స్పష్టం చేశారు. నీటి లభ్యత, చెరువుల సామర్థ్యం, సరఫరా మార్గాలను సమన్వయం చేసుకుని ప్రణాళికబద్ధంగా నీటిని మళ్లించాలని సూచించారు. ఎక్కడైనా నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉంటే వెంటనే గుర్తించి తొలగించాలని ఆదేశించారు.

ప్రతి చెరువులో జలకళ కనిపించాలి

పర్చూరు నియోజకవర్గంలోని చెరువులన్నీ సాగర్ జలాలతో కళకళలాడేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే అవసరమైన చర్యలు పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మైదుకూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 5)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మైదుకూరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామ్మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. భారత స్వర్గీయ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి సందర్భంగా ఆయనకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. విద్యార్థులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకున్ననప్పుడే విద్యార్థులు జీవితం లో ఉన్నత స్థానానికి చేరుకుంటారని రామ మోహన్ సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కార్యదర్శి ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల పై గౌరవభావం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన హిందీ ఉపాధ్యాయురాలు మాధవీలత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ధనలక్ష్మిలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఏ రాముడు, తవ్వా ఓబుల్‌రెడ్డి, సురేంద్రనాయక్, రామ్ నాయక్, రాజేంద్రప్రసాద్, పద్మజ, నీరజ, మాధవిలత, చౌడేశ్వరి, స్వర్ణలత, స్వర్ణలక్ష్మి, సునీత, రమాదేవి, భారతి, నారాయణమ్మ, సుబ్బమ్మ, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను దేశాన్ని ఉద్ధరించే మహోన్నత మూర్తులుగా తీర్చేది గురువులే

జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధీమీనా

జిల్లాలో అత్యుత్తమ సేవలందించిన 30 మంది గురువులకు ఉత్తమ పురస్కారాల ప్రదానోత్సవం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టెంబర్ 5)

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా దేశాన్ని ఉద్ధరించే మహోన్నత మూర్తులుగా తీర్చే నేర్పరితనం, గొప్పతనం ఒక్క గురువులకే సాధ్యమని, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధీమీనా అభివర్ణించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని సభాభవన్‌లో జరిగిన గురుపూజోత్సవం – 2026 వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధీమీనాతో పాటు డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శంశుద్దీన్, సమగ్రశిక్ష అభియాన్ ఏపిసి అనురాధ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించిన ముఖ్య అతిథులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం జేసీ డాక్టర్ నిధీమీనా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలందించారని, విద్యా వ్యాప్తికి, విజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యతను, ఆదరణను అందించిన మహోన్నత మూర్తి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ తమకు విద్యను, జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఎప్పటికీ మరిచిపోరాదని, మంచిని బోధించి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు దైవంతో సమానం అన్నారు. జన్మను ఇచ్చేది తల్లిదండ్రులయితే వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేది గురువులు అన్నారు. గురువులు దైవంతో సమానం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి గురువు కూడా ఒకప్పుడు విద్యార్థే అని, ఇక్కడ ఉన్న వారందరూ గురువుల వద్ద అభ్యసనం చేసి వచ్చి ఈ స్థాయికి చేరినవారే అని గుర్తు చేశారు. గురువులు లేనిదే విద్య, విజ్ఞానం, అభివృద్ధి, గమ్యం లేదని, విద్యార్థుల గమ్యాన్ని నిర్దేశించేది గురువులేనని, అటువంటి గురువులకు ఈ సమాజంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉందని జేసీ తెలిపారు. డిఆర్వో మల్లికార్జునుడు మాట్లాడుతూ చిన్న వయసు నుండే ప్రతి బిడ్డ మీ వద్ద చదువుకుంటారని మీరు చెప్పే చదువులే వాళ్లకు దిశా నిర్దేశం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే ఉద్దేశంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నారన్నారు. ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదని విద్యా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని.. ప్రభుత్వం చేస్తున్న కృషికి.. ప్రతి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. నేటి సమాజంలో ఉన్నత స్థాయిలో చదువులకు, ఉద్యోగాలకు విదేశాలకు వెళ్లాలన్నా ప్రాంతీయ భాష, మాతృభాషతో పాటు ఆంగ్ల మాధ్యమంపై, నైపుణ్య విలువలు, సాంకేతికతను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలి కోరారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, సరైన మార్గాన్ని చూపించి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేది ఉపాధ్యాయుడే అన్నారు. గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్ మాట్లాడుతూ సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థికి సరైన దిశానిర్దేశం చేసి, ఓటమి సమయంలో ధైర్యం చెప్పి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమస్యలను అధిగమించే మార్గాన్ని చూపించేది ఉపాధ్యాయుడే అన్నారు. తరగతి గదిలో విద్యార్థుల సామాజిక, ఆర్థిక నేపథ్యాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుడు ఎలాంటి భేదభావాలకు తావివ్వకుండా అందరినీ సమానంగా తీర్చిదిద్దుతాడు. తన విద్యార్థుల్లో ఒకరు వైద్యుడు, మరొకరు శాస్త్రవేత్త, ఇంకొకరు ఉన్నతాధికారి కావాలనే ఆశయంతో వారికి విద్యాబోధన చేస్తాడన్నారు. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని గురువు తన విజయంగా భావిస్తాడు. విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేసే నిస్వార్థ సేవకుడు ఉపాధ్యాయుడు. భవిష్యత్తులో ఏ స్థాయికి ఎదిగినా తమ గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు ఎప్పటికీ మరువకూడదు. అదేవిధంగా దేశ ప్రగతిలో వ్యవసాయ రంగం, రైతుల పాత్రను కూడా విస్మరించరాదు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే దేశ ప్రగతిపై ప్రభావం పడుతుంది. రైతులు, ఉపాధ్యాయులు దేశ నిర్మాణంలో కీలకమైన శక్తులని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు.







పోలూరు సమగ్రాభివృద్ధికి ప్రణాళిక చెరువులన్నీ నీటితో నింపేలా చర్యలు

ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టేలా ప్రణాళిక

సీసీ రోడ్లు, డ్రైనేజీలకు అంచనాలు సిద్ధం చేయండి

సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి ఆదేశం

(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, సెప్టెంబర్ 5)

పోలూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. గ్రామంలో సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించిన ఆయన అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ చెరువులన్నింటినీ నీటితో నింపేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా ఒడిసిపట్టి భవిష్యత్ అవసరాలకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సాగర్ జలాల లభ్యత, గ్రామంలోని చెరువుల పరిస్థితిపై అధికారులతో చర్చించారు.గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని మరింత పటిష్ఠం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో ప్రజలను భాగస్వాములను చేయాలని చెప్పారు. పోలూరు చెరువు చుట్టూ ఫినిషింగ్ పనులు, మొక్కల పెంపకం, వాకింగ్ ట్రాక్, ప్లే ఏరియా, బల్లలు ఏర్పాటుకు అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న హెల్త్ క్లినిక్ , ఆర్ బి కే భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఇతర భవనాల వివరాలను సమగ్రంగా సేకరించి, అంచనాలు రూపొందించి ఇవ్వాలని సూచించారు. అలాగే అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని ఏలూరి తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పోలూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రావు, తాసిల్దార్ రవికుమార్, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, ప్రత్యేక అధికారి సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్ఎస్ఎన్‌లో గురుపూజోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు జరిగినట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, గొప్ప ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతినీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని, విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉపాధ్యాయులు కేవలం విద్య ను బోధించడమే కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి టి రాజేంద్రబాబు మాట్లాడుతూ గురువు లేనిదే విద్య లేదని, విద్య లేనిదే జ్ఞానం లేదని, జ్ఞానం లేనిదే మానవ మనుగడ లేదని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేసి వారి పట్ల తమ గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు బి శ్యామల, వి సౌజన్య, డి హనమారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, వై పూర్ణచంద్రారావు, వి నారాయణ రావు, అబ్దుల్ గఫూర్, పి ఖాజా పీర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆలోచనలే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు కిట్స్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అధ్యాపకులకు క్రీడా పోటీలు, బహుమతుల ప్రదానం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 5)

మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధ్యాపకుల కోసం వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేటి సాంకేతిక పరిజ్ఞానంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు తమను తాము నిరంతరం అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు రీసెర్చ్, పబ్లికేషన్స్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, వర్క్‌షాప్స్ వంటి కార్యక్రమాల్లో అధ్యాపకులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. తాజా సాంకేతికతపై అవగాహన పెంచుకుని, ఆ జ్ఞానాన్ని తరగతి గదికి తీసుకురావడం ద్వారా విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయవచ్చని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ రంగనాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిరంతర అభ్యాసాన్ని కోరుకుంటుందన్నారు. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు పరిశోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్క్‌షాప్స్, ఫీణ్యాలు, పరిశోధనా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అధ్యాపకులు తమ బోధనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమాన్ని ట్రైనింగ్ విభాగం హెడ్ డాక్టర్ మనోహర్ సమన్వయం చేశారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలంతో పాటు సాంకేతికత మారుతుంది. దానికి అనుగుణంగా నేర్చుకునే ఉపాధ్యాయుడే రేపటి తరాన్ని తీర్చిదిద్దగలడని తెలిపారు.



ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బంది పై ఎమ్మెల్యే ఇంటూరి సీరియస్

మీ ప్రవర్తన పై ఫిర్యాదులు వస్తున్నాయి
రోగులపట్ల మర్యాదగా వ్యవహరించండి
సేవలు సక్రమంగా అందించండి
ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం నిర్వహించగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది పనితీరు పై ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న సరిగా లేదని, పదేపదే ఫిర్యాదులు వస్తున్నాయని సీరియస్ అయ్యారు. పేదలు ఎక్కువగా వచ్చే ఈ ఆస్పత్రిలో, సిబ్బంది ఇలా ప్రవర్తిస్తే ఎలా అని ప్రశ్నించారు. బాధ్యతగా పనిచేయండి, లేకుంటే వెళ్లిపోండి అంటూ ఘాటుగా మందలించారు. రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించడంతోపాటు వైద్య సేవల్లో ఎలాంటి లోటు రానివ్వకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచినప్పుడు జనరేటర్ సకాలంలో ఆన్ చేయకపోవడం, సదరం సర్టిఫికెట్ల విషయంలో జాప్యం పైనా ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇకనుంచైనా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఈఎన్‌టి, రేడియాలజీ వైద్యుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఎమ్మెల్యే ఫోన్‌లో ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిశీలించారు. సొంత నిధులతో షెడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ గడ్డం మాలకొండయ్య, 55 వేల రూపాయలతో ఆసుపత్రికి బల్లలు అందించిన పిడికిటి వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంద్రాణి, అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, సిగా తిరుపాలు, ముప్పల భూషయ్య, మీనాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ చేయాలి
న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కరంకై
నల్ల బ్యాడ్జీలతో నిరసన



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 5)

తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి లేని పక్షంలో విధులు బహిష్కరించానున్నట్లు చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా వారు చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం అవరణలో కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కరించాలనే డిమాండ్ తో సెప్టెంబర్ ఓకటి నుండి ఆన్లైన్ సేవలు బహిష్కరించినట్లు తెలిపారు. 30 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని అలా జరగని పక్షంలో మళ్లీ విధులు బహిష్కరించి నిరసన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్సులు కట్టా ప్రసూన, ఎన్ రజని, పి శాంతి, తదితరులు పాల్గొన్నారు.

రాజముద్రలతో కొత్త పాస్‌పుస్తకాలు దేశంలోనే తొలిసారి వినూత్న విధానం

సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం
పోలూరులో 1,937 మంది రైతులకు
4,435 ఎకరాలకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
సీఎం చంద్రబాబు, రెవెన్యూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, సెప్టెంబర్ 5)

భూ యాజమాన్య హక్కులకు మరింత భద్రత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాజముద్రలతో రూపొందించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమన్నారు. పోలూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో 1,937 మంది రైతులకు 4,435 ఎకరాలకు సంబంధించిన పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ లు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రెవెన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టి రైతులకు వేగంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కొత్త పాస్‌పుస్తకాల్లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్ ద్వారా భూమికి సంబంధించిన వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతులు నేరుగా తమ పొలాన్ని గుర్తించేలా ఈ విధానాన్ని రూపొందించారని పేర్కొన్నారు. భూముల రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు, రైతుల హక్కులకు మరింత భద్రత లభిస్తుందని ఏలూరి అన్నారు. ఫీల్డ్ మ్యాప్ తో ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో పాస్ పుస్తకాలు అందించడం గొప్ప విషయం అన్నారు. మన నియోజకవర్గంలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని రెవెన్యూ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేలా పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూ సమస్యలను పరిష్కరించి, రెవెన్యూ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్ ,డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి సునీత,టీడీపీ నాయకులు సీతయ్య, రంగయ్య ,తారక రామారావు, నాగేశ్వరరావు, శ్రీకాంత్, నాగయ్య, హరిబాబు, సుబ్బయ్య, అనిల్, రైతులు పాల్గొన్నారు.




సాగర్ జలాలతో చెరువులన్నీ నింపేలా ప్రణాళిక

గన్నవరంలో జలహారతిలో ఎమ్మెల్యే ఏలూరి
జలకళ సంతరించుకున్న గన్నవరం చెరువు
యద్దనపూడి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, సెప్టెంబర్ 5)

నాగార్జున్ సాగర్ జలాలను సద్వినియోగం చేసుకుని నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం సాగర్ జలాలతో గన్నవరం చెరువు జలకళను సంతరించుకోవడంతో అక్కడ నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యద్దనపూడి చెరువును ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహం, చెరువు నీటి నిల్వ సామర్థ్యం, నీటిని నింపే మార్గాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా సమర్థంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతిష్ట ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు సాగర్ జలాలను చేరేలా ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ ఇప్పటికే రూపొందించామని వెల్లడించారు. ఎక్కడా నీరు వృథా కాకుండా కాలువలు, పంట కాలువల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. చెరువులు నిండితే భూగర్భజలాలు పెరగడంతో పాటు తాగునీటితోపాటు రైతులకు సాగునీటి భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చెరువులను గరిష్ఠ స్థాయిలో నింపేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గన్నవరం చెరువును ముందస్తుగా నింపిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రంగయ్య చౌదరిని పూలమాల శాలువాతో సత్కరించారు. అనంతరం గన్నవరం పూనూరు రహదారి పనులను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. పనులు త్వరగా తన పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.



రేణంగివరం లాకప్ డెత్ పై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

రేణంగివరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్టీ (ఎరుకుల) కులానికి చెందిన బల్లి దివ్యతేజను విచారణ పేరుతో తీవ్ర చిత్రహింసలకు గురిచేసి, లాకప్ డెత్ చేసి, శవాన్ని మాయం చేసేందుకు యత్నించిన ఘటుక చర్యను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ప్రకాశం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. సెల్ ఫోన్ దొంగతనం ఆరోపణలతో అదుపులోకి తీసుకున్న యువకుడిని చట్టప్రకారం కోర్టులో హాజరుపరచకుండా విచక్షణారహితంగా కొట్టడం ఏమిటని, వారి ప్రశ్నించారు బాధితుడి కుటుంబ సభ్యులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయడంతో, ఉద్యోగాలు ఊడతాయనే భయంతో పోలీసులు హడావుడిగా ఆధారాలు మాయం చేయడానికి యత్నించారని కుటుంబ సభ్యులు చేస్తున్న ఆరోపణ కూడా పరిగణలోకి తీసుకోవాలని, పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి భద్రతకు పోలీసులదే పూర్తి బాధ్యత అని, అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందడంపై కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాలను ఉన్నతాధికారులు వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ లాకప్ డెత్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాతంగా సమగ్ర న్యాయ విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. ఇలాంటి లాకప్ డెత్‌లకు తక్షణమే అడ్డుకట్ట వేసి, పోలీసుల అదుపులో ఉండే ప్రతి వ్యక్తి ప్రాథమిక హక్కులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

గురువులుగా మారిన విద్యార్థులు తరగతి గదిలో సందడి ఆకట్టుకున్న గురుపూజోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు,కంభం సెప్టెంబర్ 5)

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలు విద్యార్థుల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో అబ్దుల్ సత్తార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతి గదుల్లోకి ప్రవేశించి తమ గురువుల బోధనా తీరును, హావభావాలను, క్రమశిక్షణను పాటించే విధానాన్ని సరదాగా అనుకరించారు. తమకు ఇష్టమైన ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ వారి ప్రత్యేకతలను చక్కగా ఆవిష్కరించడంతో తోటి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం ఆనందించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఉపాధ్యాయులు ఆశ్చర్యానందాలు వ్యక్తం చేశారు. గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతా భావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పలువురు విద్యార్థులు గురువులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. గురువుల మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వినోదాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, వేదికపై మాట్లాడే ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు గురువుల పట్ల మరింత గౌరవభావాన్ని కలిగించాయి.

భక్తిశ్రద్ధలతో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ
సూరవరపుపల్లిలో ఆధ్యాత్మిక వైభవం
ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఏలూరి





(షణ్ముఖ వెలుగు, సూరవరపుపల్లి, సెప్టెంబర్ 5)

సూరవరపుపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మండల నాయకులు కోయ సతీష్, మురళి, తారక రామారావు, రంగయ్య చౌదరి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)


మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని "ఉపాధ్యాయ దినోత్సవాన్ని" కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. విద్యార్థులు తమ అధ్యాపకులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకుల అందరూ ప్రిన్సిపాల్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 5)

సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకుని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని రోటరీ క్లబ్ ఆ మాచర్ల ప్రతినిధులు వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులను నేషన్ బిల్డర్ అవార్డును బహుకరిస్తూ, ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమము నందు కిడ్స్ పాఠశాలకు చెందిన, 19



సంవత్సరాల పాటుగా తెలుగు భాషా పండితురాలిగా సేవలను అందిస్తున్న సాగి వెంకట శివ ప్రసాద్‌ను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మాచర్ల నందు గత 18 సంవత్సరాలుగా ఇంగ్లీష్ సిఆర్‌టిగా పనిచేస్తూ అత్యున్నత సేవలను అందిస్తున్న నల్లి ప్రసన్న కుమారిలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జనరల్ మేనేజర్ వి వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక మధ్యమాలకు, మొబైల్స్ వాడకంలో జాగ్రత్త వహిస్తూ, క్రింది స్థాయి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ అడుగుడుతున్న విలువల మధ్య, సమాజంలోని అనేక రుగ్మతలకు దూరంగా, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ, ఆదర్శవంతమైన జీవితాలను గడుపుతూ, మంచి సామాజిక నిర్మాతలుగా అహర్నిశలు సేవలు చేస్తున్న ఉపాధ్యాయులకు అత్యున్నత స్థానాన్ని ఇవ్వాలని, జీవితాంతం వారి ఆదర్శాలను పాటిస్తూ, తల్లిదండ్రుల ఆశలకు, ఆలోచనలకు తగినట్లుగా మంచి విద్యార్థులుగా ఎదగాలని, కీర్తి ప్రతిష్టలు పొంది మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. చిన్నప్పటినుండే క్రమశిక్షణతో కూడినటువంటి విద్యా విధానంతో మాత్రమే ఉజ్వల భవిష్యత్తుతో ముందుకు వెళ్ళగలిగే అవకాశం ఉంటుందని సీనియర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాల నందు నిర్వహించడం జరిగినది.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 5)

తీవ్ర మనస్తాపానికి గురై ఒక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మైదుకూరు మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్దిరెడ్డిపల్లి హరిజనవాడకు చెందిన గారెల్ల జీవన్ కుమార్ (ఆటో డ్రైవర్) గత కొన్నిరోజులుగా వ్యక్తిగత కారణాలతో తీవ్ర తీవ్ర ఆందోళన, బాధతో ఉన్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది గత నెల 29న ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి అతడిని వెంటనే చికిత్స నిమిత్తం మైదుకూరు, కడప ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం జీవన్ కుమార్ మృతి చెందాడు. మృతుడి తల్లి గారెల్ల సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్రేక్‌డౌన్ లారీని వెనుక నుంచి ఢీకొన్న ఐషర్ లారీ ఇద్దరు మహిళలు మృతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఒంగోలు సమీపంలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సంఘమిత్ర ఫ్లైఓవర్ ఎక్కే క్రమంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ బలంగా ఢీకొట్టింది. విషయం తెలుసుకున్న ఒంగోలు తాలూకా ఎస్ఐ మహ్మద్ ఫిరోజ్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన ఘటన పై మీడియాకు వివరాలు తెలియజేశారు. ఈ ప్రమాదంలో క్యాబిన్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు చలంచర్ల వెంకటేశ్వరమ్మ, బాపట్ల తిరుపతమ్మ, అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. మృతి చెందిన వారు పల్నాడు జిల్లా అమరావతి మండలం జిలుగు గ్రామ వాసులుగా పోలీసులు గుర్తించారు. విజయవాడ నుంచి నెల్లూరు వైపు ఇటుకల లోడుతో వెళ్తున్న లారీ బ్రేక్ డౌన్ కావడంతో డ్రైవర్ దానిని ఎడమవైపు నిలిపివేశారు. సరిగ్గా అదే సమయంలో వెనుక నుంచి టెంట్ హౌస్ సామగ్రితో నెల్లూరు వెళ్తున్న ఐషర్ లారీ, ఆగి ఉన్న లారీని గుర్తించలేక వేగంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ఐషర్ లారీ క్యాబిన్ నుజ్జునుజ్జయింది. అందులో ఉన్న ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోగా, డ్రైవర్ రెండు కాళ్లు విరిగిపోయాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహ్మద్ ఫిరోజ్ అన్నారు.







కరుగుతూ కాంతినిచ్చే ఆదర్శప్రాయుడు ఉపాధ్యాయుడు పఠాన్ నాగూర్ వలి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 5)

తాను కొవ్వొత్తిలా కరుగుతూ విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపే ఆదర్శప్రాయుడు ఉపాధ్యాయుడు అని రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు పఠాన్ నాగూర్ వలి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారు వివిధ పాఠశాలలకు ఉపాధ్యాయులను లినేషనల్ బిల్డర్ అవార్డులిను బహూకరిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయము, వెల్దుర్తి నందు ఈరోజు 19 సంవత్సరాల అనుభవం కలిగి, భౌతిక శాస్త్రంలో ఉపాధ్యాయురాలుగా, ఉత్తమ పరిశోధకురాలుగా ఉన్నతమైన బాధ్యతలను చేయుచు పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్ గా పని చేయుచున్న కేశవపట్నం భవాని మరియు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల, శిరిగిరిపాడు నందు ఆంగ్ల అసిస్టెంట్ గా పనిచేయుచున్న డి. జ్ఞాన సుందరి లను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉన్నతమైనటువంటి స్థానానికి చేర్చడానికి , సర్వ అభ్యున్నతి కొరకు పాటుపడుతూ, కోరుకునే స్థానానికి చేరుకోవడానికి నిచ్చెనల ఉపయోగపడుతూ, వెలుగునిచ్చే కొవ్వొత్తిలా కరిగిపోతూ, అహర్నిశలు విద్యార్థుల కొరకు పాటుపడే ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తు పెట్టుకుని, తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా కష్టపడి, ఉజ్వలమైన భవిష్యత్తు కొరకు లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని హితవు పలికారు. పాఠ్యాంశాలతో పాటుగా ఆరోగ్య సంరక్షణ విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలని డాక్టర్ కొండవీటి రామకోటయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఆవుల వెంకట వీరాంజనేయులు సీనియర్ రొటేరియన్ చెరుకూరి నరసింహారావు, మాణిక్యాల బాబు, ఆడిటర్ మస్తాన్ వలి, సారా స్వరూప, పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గంగాభవాని, పద్మావతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.





వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

తల్లిదండ్రులు జన్మనిస్తే, మనిషిని సమాజంలో ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దే శక్తి గురువులకే సొంతమని వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్స్ అధ్యక్షులు శిఖకొల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. వాసవి క్లబ్స్ వ్యవస్థాపకులు స్వర్గీయ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాల్లో భాగంగా, అంతర్జాతీయ అధ్యక్షులు శిద్దా వెంకట సూర్యప్రకాష్ రావు పిలుపుమేరకు సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం :

సొంతపేటలోని డిఆర్ఆర్‌యం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పథకమూరి వెంకట్రావును క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.


అవగాహన సదస్సు :

బండ్లమెట్లలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు చదువు, విజ్ఞానం మరియు భవిష్యత్ అవసరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సెనగపల్లి నాగాంజనేయులు, కోశాధికారి వలేటి ఠాగూర్, పూర్వ అధ్యక్షులు చీదెళ్ల వెంకటప్రసాద్, భూమా శ్రీనివాసులు, మద్దాలి శివప్రసాద్, ఊటుకూరు మహేష్‌లతో పాటు పాఠశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఒంగోలు నగరపాలక సంస్థ 62 డివిజన్లుగా మార్పు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఒంగోలు నగరపాలక సంస్థ నందలి డివిజన్ల సంఖ్యను 50 నుండి 62 గా పెంపుదల చేయుచు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. నగరపాలక సంస్థను 62 డివిజన్లుగా పునఃర్విభజన చేయుటకు గాను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఒంగోలు నగరపాలక సంస్థను 62 డివిజన్లుగా విభజించుచు సదరు ప్రతిపాదనలను (తెలుగు, ఇంగ్లీషు) ఫారం 1 నందు నమోదు చేసి ఈ కార్యాలయపు నోటీసు బోర్డుతో పాటు అన్ని ప్రధాన కార్యాలయములకు ఈ కార్యాలయపు లేఖ ఆర్ఓసి నెం. 2306/2026/జి1, 05.09.2026 మేరకు పంపుచు ఆయా డిపార్టుమెంట్‌ల వారిని వారి కార్యాలయపు నోటీసు బోర్డుల యందు ప్రజలకు తెలిసే విధంగా అంటించారు. వార్డుల విభజన ప్రతిపాదనలను ఆయా కార్యాలయపు నోటీసు బోర్డుల యందు పరిశీలన చేసుకొని ఇందు పై ఏదేని సూచనలు ఉన్న యెడల 11.09.2026 లోగా లిఖితపూర్వకంగా కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. నిర్ణీత గడువులోగా ఎటువంటి సూచనలు తెలియజేయని యెడల సదరు ప్రతిపాదనలను ఖాయపరచబడునని తెలియజేశారు.

క్విస్ విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కి నివాళులు ఉపాధ్యాయులకు ఆటల పోటీలు, బహుమతుల ప్రధానం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

ఒంగోలులోని క్విస్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. క్విస్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులకి ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పాలు, గ్రీటింగ్ కార్డులు ఇచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి ఎంసీఏ హెచ్‌వోడీ డాక్టర్ కొండలరావు ముఖ్య అతిథిగా హాజరయి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ పాల్గొని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ కళాశాలలోని పీడీసీ విభాగం పర్యవేక్షించింది. కార్యక్రమంలో డీన్ ప్లానింగ్ ప్రొఫెసర్ చల్లారామ్, వివిధ విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

బీజాపురం విలేజ్ తాడికొండ మండలం గుంటూరు జిల్లాకు చెందిన షేక్ రఫీ 32 సంవత్సరాలు మార్కెటింగ్ జాబ్ చేస్తూ ప్రస్తుతం గుంటూరు టౌన్‌లోని ఐపిడి కాలనీలో కాపురం ఉంటున్నారు. అతనికి ఇద్దరు కుమార్తెలు. ఆర్థిక ఇబ్బందుల వలన ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకుని ఒంగోలుకు రాగా వన్‌టౌన్ పోలీస్ వారికి రాబడిన సమాచారం మేరకు ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలోని అల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోడ్డు వద్ద రఫీని పట్టుకుని బంధువులకి అప్పగించారు.

అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం





బాధితులకు న్యాయం జరగకపోతే ఆందోళన చేస్తా

కలెక్టరేట్ వేదికగా బాధితులకు అండగా నిలిచి పోరాడుతాం


(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 5)

వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లో గల్లంతయిన యువకుల కోసం అధికార యంత్రాంగం అవలంబించిన నిర్లక్ష్యంపై ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు నుంచి నేరుగా కటకానిపల్లి చేరుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సంఘటనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. బాధితులను పరామర్శిస్తూనే ఓదార్చారు. కడుపు కోతను ఎవరు ఓదార్చలేమని బాధిత కుటుంబానికి అండగా నిలిచి పోరాడుతానన్నారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో జరిగిన సంఘటనపై ప్రశ్నించారు. గల్లంతైన సంఘటనపై అధికార యంత్రాంగం అవలంబిచ్చిన నిర్లక్ష్యంపై ప్రశ్నించారు. సంఘటనపై జిల్లా కలెక్టర్ ఎం సునీతతో మాట్లాడుతూ కుటుంబానికి అవలంబించాల్సిన తీరు ఇదేనా అని ప్రశ్నించారు. సంఘటన పట్ల అధికార యంత్రంగా నిర్లక్ష్య వైఖరి అవలంబించడంపై జిల్లా కలెక్టర్ సునీతను ఎమ్మెల్యే తాటిపర్తి ప్రశ్నించారు. ఉదయం 11 గంటలకు సంఘటన జరిగితే మధ్యాహ్నం తర్వాత సహాయ చర్యలు చేపట్టడం ఏమిటి అని కలెక్టర్ ను ప్రశ్నించారు. ఉదయం 11 గంటలకు సమయంలో ఇద్దరు యువకులు గల్లంతయితే గంటలు తరబడి అధికారులు స్పందించకపోవడం అత్యంత బాధ్యత రాహిత్యమని ప్రశ్నించారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించకపోగా సాయంత్రం ఐదు గంటలకు వచ్చి తూతు మంత్రంగా సహాయక చర్యలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. గల్లంతయిన యువకుల కోసం సహాయక చర్యలు ముమ్మరం చేయాలని వీలైనంత తొందరగా మృతదేహాలు బాధ్యత కుటుంబాలకు అందించాలని అన్నారు. సంఘటన పట్ల అధికార యంత్రాంగం స్పందించిన తీరు చాలా విడ్డూరంగా ఉందని బాధిత కుటుంబానికి ఇదేనా మనం అందించే ఓదార్పు అని ప్రశ్నించారు. సహాయక చర్యలు చేపట్టడం అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని హర్షం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారం పై బాధితులకు న్యాయం జరగకపోతే అండగా నిలిచి పోరాడుతానన్నారు. ఎమ్మెల్యే వస్తున్నారని సమాచారం ఉన్నప్పటికీ అధికారులు ఇన్చార్జితో వేల్లి పోవడం ఎంతవరకు సమంజసం అది కలెక్టర్ తో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే కు ఇవ్వాల్సిన ప్రోటోకాల్ అధికారులు ఇవ్వకపోవడమే కాకుండా నేను వస్తున్న అధికారులు ఇన్చార్జి తోటే వెళ్లిపోయారని ఇదేమి పాలనంటూ ప్రశ్నించారు. పేదలైన ఇరువురి కుటుంబాలు కొడుకులను పోగొట్టుకొని అనాధలుగా మిగిలారని బాధ్యత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని తాటిపర్తి డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరగకపోతే కలెక్టరేట్ వేదికగా ఆందోళన చేస్తానని కూడా హెచ్చరించారు. ఎమ్మెల్యే తో పాటు దోర్నాల మండల కన్వీనర్ గంట రమణారెడ్డి, ఎర్రగొండపాలెం కన్వీనర్ ముసలారెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సేనా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువకుల కోసం ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు

దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 5)





దోర్నాల మండలం, కట్టకానిపల్లి గ్రామ సమీపంలోని వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ వద్ద ఇద్దరు యువకులు గల్లంతైన ఘటనపై యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన వెంట మార్కాపురం ఆర్‌డిఓ శివరామిరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని అధికారులను అప్రమత్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని, గాలింపు చర్యల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తూ, గల్లంతైన యువకులను వీలైనంత త్వరగా వెలికితీసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను స్పష్టం చేసారు. ఈ సహాయక చర్యల్లో మార్కాపురం ఆర్‌డిఓ ఎం శివరామిరెడ్డి, దోర్నాల తహసీల్దార్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపట్టాభి రామస్వామి ఆలయంలో నూతన సీతమ్మ విగ్రహ సంప్రోక్షణ కళ్యాణం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 5)





మండల కేంద్రమైనతర్లుపాడు మెయిన్‌బజార్‌లో వేంచేసియున్న శ్రీ పట్టాభిరామస్వామి ఆలయంలో నూతన సీతమ్మ విగ్రహ సంప్రోక్షణ, కళ్యాణం కశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం ధర్మపత్ని సుజాతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాచీన కాలం నుండి ఈ ఆలయంలో ఉన్న సీతారాముల వారి విగ్రహాలలో సీతమ్మ విగ్రహం కొంత భాగం మరమ్మత్తులకు గురి కావడంతో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఆలయ నిర్వహకులు నిర్ణయించుకోవడం జరిగింది. అందుకు స్థానిక గ్రామానికి చెందిన కస్సెట్టి వంశస్తులైన కశెట్టి చిన్నస్వామి కుమారుడు కశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం, సుజాత దంపతులు ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. సుమారు రూ.90,000లు విలువ చేసే నూతన సీతమ్మ విగ్రహాన్ని ఆలయానికి విరాళంగా ఇవ్వడం జరిగింది. దీంతో శనివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి, అర్చకులైన ఓరుగంటి ప్రసాద్ శర్మ, సాయికుమార్ శర్మ, బేస్తవారిపేట గ్రామానికి చెందిన వేదపండితులు రత్నాకర్‌శర్మ, శ్రీ ఉత్సవశర్మ, శ్రీనివాసశర్మలు శాస్త్రయుక్తంగా, మంత్రోచ్చారణలతో విరాట్, పంచామృతాభిషేకాలు, గణపతిపూజ, పుస్యవాచనం, రక్షాబంధనం, కలిశస్థాపన, తర్వాత అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం, పాలాభిషేకం, దాన్యాభిషేకం, శాంతిహోమం, శాంతికళ్యాణం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరిపారు. సాయంత్రం 6 గంటలకు సీతారాముల వారు గ్రామ పురవీధులలో భక్తుల సందోహం మధ్య గ్రామోత్సవం కనుల పండుగలా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వాముల వారికి కాయ, కర్పూరాలు సమర్పించుకుని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నేరెళ్లకుమార్ ధర్మపత్ని లక్ష్మీ సుప్రజా వీరి కుటుంబ సభ్యులు నేరెళ్ల మల్లికార్జునరావు, నేరెళ్ల సాంబశివరావు, నేరెళ్ల కార్తీక్, ఆలయ పాలకవర్గ కమిటీ అధ్యక్షులు వెంకట జగన్‌బాబు, ప్రధానకార్యదర్శి గాదంశెట్టి శేషగిరిరావు, కోశాధికారి నేరెళ్ల జనార్దన్‌రావు, కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదవితరణ జరిగింది.





వీపీఆర్ దంపతుల పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కూటమి నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)

మండలంలో పెద్దపట్టపుపాలెం గ్రామంలో ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వీపీఆర్ దంపతుల పై కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలను పెద్దపట్టపుపాలెం కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెద్దపట్టపుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు తూపిలి రమేష్ మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్న వారిని అభినందించాల్సింది పోయి, వారిపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు. ప్రజా సేవను అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదని, విమర్శలు చేయాలనుకుంటే విధానాలపై చేయాలి కానీ వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదని తూపిలి రమేష్ స్పష్టం చేశారు. వీపీఆర్ దంపతులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పెద్దపట్టపుపాలెం ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే ప్రతి ఒక్కరికీ కూటమి నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆవల వాసు, పుల్లా వెంకటరమణారెడ్డి, ఊటుకూరి రాంబాబు, వెయ్యాల అశోక్, తూపిలి సిద్ధు, అప్పాడి నాగరాజు తదితర నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవ చేస్తున్న వీపీఆర్ దంపతుల పై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలే నిర్ణయిస్తారు. అనుచిత వ్యాఖ్యలు కాదు. సేవా కార్యక్రమాలే నిజమైన సమాధానం అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీపీఆర్ దంపతులకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

చీకటి గోపి చావుకు కారకులైన తాటికొండ సీఐ, ఎస్ఐలను అరెస్టు చేయాలి





హతుని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

ఉంగరం దొంగిలించింది మాదిగ యువకుడు చిత్త చెట్ల గోపి

పోలీసులు హింసించి చంపింది మాల యువకుడు చీకటి గోపి

మాజీ మంత్రి తాటికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

చీకటి గోపి పోలీస్ హత్య పై స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి

దళిత నేత నీలం డిమాండ్

(షణ్ముఖ వెలుగు, గుంటూరు, సెప్టెంబర్ 5)

దళిత యువకుడు చీకటి గోపిని పోలీస్ స్టేషన్లో కొట్టి అతని చావుకి కారకులైన తాటికొండ సిఐ ఉమేష్, ఎస్ఐ జ్యోతి, కానిస్టేబుల్ మురళి, ముస్తాఫాలను ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి గుంటూరు జిల్లా తాటికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొనకల్లు గ్రామంలో ఇటీవల పోలీసుల చిత్రహింసలతో గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో మరణించిన చీకటి గోపి కుటుంబాన్ని ఇతర దళిత నాయకులతో కలసి నీలం పరామర్శించారు. గోపి కుటుంబ సభ్యులను విచారించి గోపి చావుకి కారణమైన అగ్రకులాల ఫిర్యాదును తాటికొండ పోలీసుల అమానుష వైఖరిని తెలుసుకున్నారు.30సంవత్సరాల చీకటి గోపి అను మాల యువకుడు ఆటో డ్రైవర్ గా జీవిస్తుంటాడు. ఇతని భార్య పేరు జ్యోతి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఆగస్టు 26వ తేదీన చింతల గోపి,చీకటి గోపి, నూతక్కి శాంతిరాజ్ లను గుంటూరు జిల్లా ఎస్సీ నియోజకవర్గ కేంద్రమైన తాటికొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించిరెండు రోజులు ల పాటు కొట్టటం తో గోపి స్పృహ తప్పి పడిపోయాడు . తనకు జ్వరంగా ఉందని వేడుకున్న తాటికొండ సీఐ కనికరించలేదని కుటుంబ సభ్యులు గోళ్లుమన్నారు. అంతట స్వర్ణకల్లు పిహెచ్సి తరువాత తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించిన ప్లేట్లెట్స్ పడిపోయినట్లు వైద్యులు వెల్లడించారు. పోలీసులు కొట్టిన దెబ్బలకు కాళ్లు చచ్చుబడిపోయి గోపికి శ్వాస తీసుకోవటం మారింది అంతట గోపీని గవర్నమెంట్ హాస్పటల్ తరలించగా వేకువజామున కోటమి ప్రభుత్వ ఖాకి హింసకు ఎస్సీ నియోజకవర్గమైన తాటికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న తాటికొండలో మాల యువకుడు ప్రాణాలు పోలీసులు బలి తీసుకున్నారు. అయితే తాటికొండ పోలీస్ స్టేషన్లో ఈ ఘటన దీచీూా 194 అనుమానాస్పద మరణంగా నమోదు చేసి తాటికొండ సీఐ ఉమేష్ చేతుల దులుపుకున్నాడు. చీకటి గోపి నీ చితక కొట్టి చంపిన తాటికొండ సీఐ ఉమేష్ జ్యోతి కానిస్టేబుళ్లు మురళి ముస్తాఫాలపై అత్తుని భార్య జ్యోతి గుంటూరు జిల్లా ఎస్పీ జిందాలుకు ఫిర్యాదు చేసిన చట్టపరమైన సెక్షన్లు బి.ఎన్.ఎస్ 103 మరియు ఎస్సీ ఎస్టీ యాక్ట్ మార్చలేదన్నారు. గుంటూరు ఎస్పీ చీకటి గోపి అను ఎస్సీ యువకుడి పోలీస్ హత్యపై మేడికొండూరు సిఐ మధుసూదనరావు గుంటూరు ట్రాఫిక్ సిఐ కోటేశ్వరరావు లను విచారణధికారులుగా నియమించటం మాలల ప్రాణాలు తీసిన లోకేష్ =ఋణ బుక్ రాజ్యాంగ ఫలితమే అన్నారు. నెల్లూరు ప్రసాద్ అను కమ్మ కులానికి చెందిన దేశం అభిమాని ఉంగరం దొంగలించి అమ్ముకున్నది చెత్త చెట్ల గోపి అను మాదిగ యువకుడు కాగా కేవలం చిత్త చెట్ల గోపి స్నేహ ధర్మంగా ఉంగరం అమ్మిన డబ్బులు 10000 తీసుకున్న పాపానికి మాల యువకుడు చీకటి గోపి ప్రాణాలు పోలీసులు పరిహారంగా తీసుకున్నారన్నారు. నాలుగవ తేదీ శుక్రవారం రాత్రి దళిత నాయకులు పోలీసులు ప్రాణాలు బలిగొన్న చీకటి గోపి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం తాటికొండ పోలీస్ స్టేషన్కు వెళ్లి తాటికొండ సీఐ ఉమేష్ ను చీకటి గోపి పోలీస్ కస్టడీ గోపి చనిపోయిన విషయంపై విచారణ చేశారు. ఈ విచారణలో తాటికొండ సీఐ ఉమేష్ జూన్ నెలలో నెల్లూరు ప్రసాద్ అను పోయిందని ఆ ఘటన క్రైమ్ నెంబర్ 140/26గా కేసు నమోదు చేశామని, తాము విచారించే మే కానీ కొట్టలేదని హాస్పటల్ పంపించామని బేతాళుడిని కూటమి ప్రభుత్వ ఖాకి కథ చెప్పారు. తరువాత దళిత నాయకులు కొరివి వినయ్ కుమార్, విద్యాసాగర్, నీలాంబరం, ఆంధ్ర మాల్యాద్రి, డేవిడ్, నీలం నాగేంద్రరావు తాటికొండ పోలీస్ స్టేషన్ ముందు చీకటి గోపి పోలీస్ హత్య పై నిరసన తెలిపారు.

వినాయక చవితి వేడుకల్లో డీజేలు, ఆర్కెస్ట్రాలకు అనుమతి లేదు

చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య

(షణ్ముఖ వెలుగు, చాపాడు, సెప్టెంబర్ 5)

వినాయక చవితి పండుగను మండల పరిధిలోని ప్రజలందరూ ఆధ్యాత్మిక వాతావరణంలో, సంతోషంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవాలని చాపాడు సబ్ ఇన్స్‌స్పెక్టర్ చిన్న పెద్దయ్య పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన ఊరేగింపులలో డీజేలు, ఆర్కెస్ట్రాలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ మండప నిర్వాహకులు, గ్రామస్తులు పోలీసు శాఖ నిబంధనలకు కట్టుబడి నడుచుకోవాలని సూచించారు. డీజేల వల్ల తీవ్రమైన శబ్దకాలుష్యం ఏర్పడటంతో పాటు వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె సంబంధిత సమస్యలు ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. అలాగే రాత్రి వేళల్లో ఆర్కెస్ట్రాల వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వీటిపై నిషేధం విధించినట్లు తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసు శాఖ నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని, నిమజ్జన ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు లేదా ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేస్తే సంబంధిత నిర్వాహకులు, సౌండ్ సిస్టమ్ యజమానుల పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.